

## అంకురార్పణతో శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలకు నాంది

టీటీడీ పాలకుల ఆధ్వర్యంలో కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పాంచరాత్ర ఆగమం ప్రకారం అంకురార్పణ ప్రారంభం

2 లో


# సూర్య

18వ వసంతంలోకి

## అన్నమయ్య

ఆదివారం 6 ఏప్రిల్ 2025 : పేజీలు 8




# ఇప్పటివరకు ఒక లెక్క.. ఇకపై మరోలెక్క

**-మా కార్యకర్తల జోలికి వస్తే వదిలే ప్రసక్తే లేదు**

- మాది టీడీపీ గ్రూప్...
- అధిష్ఠానం ఆదేశాలే నాకు శిరోధార్యం
- కష్టపడ్డ కార్యకర్తల వెంటే ఉంటా...
- ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటా....
- తెలుగుతమ్ముల కష్టాలు నాకు తెలుసు...
- ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా, అండగా ఉంటా...
- రాజంపేట మున్సిపాలిటీ తెలుగు తమ్ముళ్లతో చమర్తి

ఇప్పటివరకు ఒక లెక్క ఇకపై మరో లెక్క, టిడిపి కార్యకర్తలకు వస్తే ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు, మా దగ్గర ఎటువంటి గ్రూపులు లేవు ఉన్నదల్లా టిడిపి గ్రూప్ మాత్రమే. ఎవరైనా ,ఎప్పుడైనా ఏ సమస్య ఉన్న నేరుగా తనని కలవచ్చు. ప్రతి ఒక్కరికి అండగా అందుబాటులో ఉంటా అంటూ ఒకవైపు ప్రతిపక్షాలకు వార్నింగ్, మరోవైపు కార్యకర్తలకు అండగా రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు వ్యాఖ్య

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా ఇన్నాళ్లు రాజంపేట నియోజకవర్గంలో ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు, కార్యకర్తలకు అండగా నిలబడేందుకు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు నడుం బిగించారు. శనివారం రాజంపేట పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని కౌన్సిలర్లు, క్లస్టర్ ఇంచార్జ లు,వార్డ్ ఇన్చార్జి లు,పట్టణ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి మిగతా 2లో








## ఒంటిమిట్ట రాముని దర్శనం అదృష్టం



**-అంగ రంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు,,,**

**-ప్రభుత్వం హయంలో శ్రీరామనవమి వేడుకలు ప్రతిష్టాత్మకం**

**-ఒంటిమిట్ట లో శ్రీ రాముని దర్శించుకున్న చమర్తి జగన్మోహన్ రాజు**

**అన్నమయ జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట కోదండరాముని దర్శనం మహా భాగ్యము అని టిడిపి రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.శనివారం శ్రీరామ నవమి సందర్భంగా ఒంటిమిట్టలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అధికారుల తో సమావేశం అయ్యి పలుసూచనలు అందించారు. మిగతా 2లో



# టిడిపి కార్యకర్తలకు అండగా నిలుస్తున్న చమర్తి జగన్మోహన్ రాజు

**- వేల్పుల వెంకటేష్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం**





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆపద సమయాల్లో టిడిపి కార్యకర్తలకు పార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అండగా నిలుస్తు న్నారు. నాయకులకు కార్యకర్తలకు ఏ ఇబ్బంది ఎదురైనా సత్వరమే స్పందిస్తూ భరోసా కల్పిస్తున్నారు. గురువారం మదనపల్లి పట్టణానికి చెందిన ఐటిడిపి రాజంపేట పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు వేల్పుల వెంకటేష్ ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించాడు.విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అదేరోజు మదనపల్లి చేరుకొని వేల్పుల వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. పట్టణంలోని మీనాక్షి ఆసుపత్రిలో వెంకటేష్ చికిత్స పొందుతూ కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన రూ.లక్ష ఆర్థిక సాయాన్ని ప్రకటించి స్థానిక నాయకులు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.సీఎం చంద్రబాబు నాయుడు జిల్లా అధ్యక్షుడిగా ఆయనకు బాధ్యతలు అప్పగించి నప్పటి నుండి అటు పార్టీ బలోపేతానికి,కార్యకర్తల సంక్షేమానికి నిర్విరామ కృషి చేస్తున్నారు.ఆయన సేవలు పట్ల పార్టీ నాయకులు, మిగతా 2లో



# యాక్సిడెంట్ అయిన వ్యక్తికి లక్ష రూపాయల ఆర్థిక సాయం చేసిన ముక్కా వరలక్ష్మి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎక్కడ , ఎవరికి కష్టం వచ్చినా మేము ఉన్నామంటూ..అండగా నిలుస్తోంది ముక్కా ఫౌండేషన్ కడప అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్, రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కొన్నేళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన ముక్కా ఫౌండేషన్ ఆపన్నుల పాలిట ఆపద్బాంధవిగా నిలుస్తోంది. తాజాగా రోడ్డు ప్రమాదంలో గాయపడి, పూర్తిగా మంచానికే పరిమితమైన ఓ నిరుపేద కుటుంబానికి లి(1,00,000) లక్ష రూపాయలులి ఆర్థిక సాయం అందించిన ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి మరోసారి తన దాతృత్వ గుణాన్ని చాటుకున్నారు. ఏప్రిల్ 5 , శనివారం నాడు కోడూరు మండలం మాధవరంపోడు గ్రామంలో, రోడ్డు ప్రమాదంలో గాయపడి పూర్తిగా మంచానికే పరిమితమై, జీవనానికి ఇబ్బందులు పడుతున్నరాఘవ సుబ్బరాజు కుమారుడు రాఘవ నాగేంద్ర రాజు అనే నిరుపేద వ్యక్తి కుటుంబానికి ముక్కా ఫౌండేషన్ తరపున లిరైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారి సతీమణి శ్రీమతి ముక్కా వరలక్ష్మీ , స్వయంగా లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు.లి ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.జీవనానికి కూడా కష్టంగా కుటుంబాన్ని ఆదుకున్న ముక్కా కుటుంబం మంచి మనసున్న చాటుకున్న ముక్కా కుటుంబానికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితుడి కుటుంబసభ్యులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# అంకురార్పణతో శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలకు నాంది





**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో ఆగమ శాస్త్ర ప్రకారం వేద పండితులు శనివారం సాయంత్రం అంకురార్పణతో ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు నాంది పలికారు. ముందుగా టిటిడి పాలకులు కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో మామిడి తోరణాలతో అరటి పిలకలతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు శ్రీ సీత రామ లక్ష్మణ ఉత్సవ మూర్తులను వివిధ రకాల నూతన వస్త్రాలతో, కనక భూషణ పుష్పతరువులతో అద్భుతంగా అలంకరించి ఆలయ రంగ మండలంలో పల్లకిపై ఆసీనులను గావించారు. ముందుగా పంచ పాలకులు, అష్టదిక్పాలకులు, నవగ్రహాలు, సప్తమాతృకలు, శ్రీ హనుమత్ సీత లక్ష్మణ సమేత కోదండరామస్వామి ప్రధాన కళాశాలను వాస్తు పురుష ప్రధాన కలశాన్ని యాగశాలలను ప్రతిష్టించారు. పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో ఆలయ స్వస్తి పుణ్యా వాచనం, విశ్వక్సేన ఆరాధన, పంచపాలక, నవగ్రహ ,అష్టదిక్పాలక, వాస్తు పురుష, సప్తమాతృక దేవతామూర్తుల కలశాలకు ప్రాణప్రతిష్ట, ఆవాహన, అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అర్చకులు మేళ తాళాలతో, టిటిడి ఆధ్వర్యంలో ఆలయంలోని ఈశాన్య భాగంలో ఉన్న పుట్ట వద్దకు వెళ్లి నాగదేవతకు చీర సారె సమర్పించి శోడషోపచార పూజా క్రతువులు భక్తిశ్రద్ధలతో నిర్వహించి పుట్టమన్ను చేతబట్టి ఆలయంలోకి వెళ్లి ముకుళ్ళలో పుట్టమన్ను వేసి నవగ్రహ విత్తనాలు మూకులలో వేసి జగదభి రాముని బ్రహ్మోత్సవాలకు నాంది పలికారు. నేడు శ్రీరామనవమి నుంచి పది రోజులపాటు కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్నట్లు టిటిడి స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ టిటిడి డిప్యూటీ నరేష్ బాబు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఒంటిమిట్ట రాముని దర్శనం అదృష్టం





**(మొదటి పేజీ తరువాయి)**అనంతరం కోదండ రామ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకం లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రా భద్రాది ఒంటిమిట్ట లో శ్రీ రాముని దర్శనం చేసుకోవడం మహా భాగ్యమని, శ్రీరామనవమి సందర్భంగా ఒంటిమిట్టలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు భద్రత కల్పిస్తూ, వారికి కోదండరాముల దర్శనాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే స్థానిక టిడిపి నాయకులు, నియోజకవర్గ నాయకులు కూడా శ్రీరామనవమి సందర్భంగా వచ్చే భక్తులకు చేతనేనంత సహాయం చేసి అండగా ఉండాలని, మన ఊరి పండుగ మన ఊరి రాముని ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకుని ఆంధ్ర భద్రాదిలో కొలువై ఉన్న స్వామివారి కటాక్షం పొందాలని ఆయన కోరారు.

**ఒంటిమిట్ట వేడుకలు రాష్ట్రానికే ప్రత్యేకం**

ఒంటిమిట్టలో శ్రీరామనవమి సందర్భంగా జరిగే వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని,శ్రీరామ నవమి సందర్భంగా జరిగే ఉత్సవాలు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారని,ప్రతి భక్తుడు భక్తి తో ఒంటిమిట్ట వచ్చే ప్రతి ఒక్కరికి స్వామి వారి దర్శనం తో పాటు ప్రభుత్వం ఆతిథ్యాన్ని భక్తులు స్వీకరించి శ్రీరామ నవమిని ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తలకు అండగా నిలుస్తున్న చమర్తి జగన్మోహన్ రాజు



**(మొదటి పేజీ తరువాయి)**కార్యకర్తలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి చేనేతవిభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, ఐటిడిపి మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు కాశీ శ్రీరామ్ వాల్మీకీ,తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ (చింటూ),టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు ప్రభాకర్,పసుపులేటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తల జోలికి వస్తే వదిలే ప్రసక్తే లేదు,,,

**(మొదటి పేజీ తరువాయి)**వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు తెలుగు తమ్ముళ్లు తమ ఆవేదనను చమర్తి ముందు ఉంచారు.తమకు అధికారం ఉన్నా ఇబ్బందులు తప్ప లేదని, కార్యాలయాలకు వెళ్లిన పనులు జరగడం లేదని, అలాగే పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపికి పనిచేస్తుంది కార్యకర్తలకు పెద్దపీట వేయాలని, అవసరం కోసం వచ్చే వారిని దూరంగా పెట్టి, కార్యకర్తలను గౌరవించాలని వారు తమ దృష్టికి తీసుకెళ్లారు.

**నా దగ్గర ఉన్నది టిడిపి గ్రూప్ మాత్రమే,,,**

తన దగ్గర గాని,తన కార్యాలయాల్లో కానీ ఉన్నది ఒకటే గ్రూప్ అని అది టిడిపి గ్రూప్ అని, ఆ గ్రూప్ తెలుగుదేశం పార్టీ కోసం, నారా చంద్రబాబు నాయుడు కోసం, నారా లోకేష్ కోసం పనిచేస్తుందని, వారికోసం, పార్టీ కోసం పనిచేసే ఎవ్వరైనా తమ గ్రూపే అని ఆయన తెలియజేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంతోమంది కేసులతో ఇబ్బందులు పడ్డారని, కచ్చితంగా మానసికంగా కృంగిపోయారని, అటువంటి కార్యకర్తలను ఎప్పుడూ మర్చిపోను అని, అధికారంలోకి వచ్చాక చిన్న చిన్న సమస్యలు ఉండడం నిజమే కానీ, ఇప్పుడిప్పుడే పరిస్థితులు సర్దుకుంటున్నానని,ప్రతి టిడిపి కార్యకర్త గౌరవంగా తల ఎత్తుకునేలా వారికి అన్ని విధాల అండదండలు అందిస్తానని తెలియజేశారు. కార్యకర్త బాగుంటేనే ఏ పార్టీ అయినా బాగుంటుందని, తాను ఎప్పుడు పార్టీ బలంగా ఉండాలి, పార్టీ అధికారంలో ఉండాలని కోరుకునే వ్యక్తిని అని,మరి పార్టీ బలంగా ఉండాలంటే కార్యకర్త బలంగా ఉండాలని విశ్వసిస్తానని, అతి త్వరలో అధిష్టానం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తుందని, మున్సిపాలిటీ పరిధిలోనే కాకుండా, నియోజకవర్గ వ్యాప్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లకు భరోసా ఇస్తూ వారికి అన్ని విధాలా చేయూతనందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో అండగా ఆయన తెలియజేసారు.

**ఆది మీ హక్కు,,,పార్టీ మీ సొత్తు,,,**

టిడిపి అధికారంలో ఉండగా పనులు చేయించుకోవడం మీ హక్కు అని,పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్త కు పార్టీ పై హక్కు ఉంటుందని,పదవులు ఉన్నాయి కాబట్టి మేము నాయకులం అని,గతం లో మేము సామాన్య కార్యకర్తలే అని చమర్తి తెలియజేశారు.టిడిపి కి కార్యకర్తలను గొప్ప నాయకులుగా తయారు చేసిన చరిత్ర ఉందని,అతి త్వరలో మరో సారి అదే జరగబోతుంది అని,ఎవరికి ఇబ్బంది వచ్చిన అధినేత ఊరుకోడని,ప్రతి కార్యకర్త తమ కుటుంబ సభ్యుడైన, మరి కుటుంబంలో సభ్యునికి ఇబ్బంది కలిగితే తాము ఊరుకునే ప్రసక్తి లేదని, చిన్న చిన్న సమస్యల వల్ల, సమాచార లోపం వల్ల ఎవరైనా ఇబ్బందులు పడి ఉంటే ఇకనుండి ఆ ఇబ్బందులు లేకుండా తానే దగ్గర ఉండి పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు. మొత్తానికి రాజంపేట నియోజకవర్గంలో చమర్తి జగన్మోహన్ రాజు కార్యకర్తలకు అండగా నిలిచేందుకు చేపడుతున్న కార్యక్రమాలతో తెలుగు తమ్ముళ్లు కు మంచి రోజులు రాబోతున్నాయి.

# హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు

**-ఎవరైనా చట్టం లోబడి అనుసరించాలి,,,**

**-చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించం,,,**

**-మన్నూరు సిఐ కులాయప్ప**

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** హద్దు మీరితే చర్యలు తప్పవని, ఎవరైనా చట్టానికి లోబడి వ్యవహరించాలని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, ప్రజల శాంతి భద్రతలు, రాజంపేట పరిసరాల ప్రశాంత వాతావరణ మన్నూరు రూరల్ సీఐ కులాయప్ప తెలియజేశారు. శనివారం అన్నమాచార్య కళాశాల ఆవరణంలో విద్యార్థులకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. విద్యార్థి దశలో చేసే చిన్న చిన్న తప్పులు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతుందని, ఇప్పుడు వేసే తప్పటడుగులు భవిష్యత్తులో జీవితాన్ని నాశనం చేసేలా ఉంటాయని, కావున ప్రతి విద్యార్థి క్రమశిక్షణగా నడుచుకోవాలని, అలా కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలిగించే పనులు కానీ, వ్యవహారాలు కానీ చేస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది ఉండదని, ఎప్పటికప్పుడు రాజంపేట పరిసర ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలు, కాలేజీలు, హైవేలపై పోలీసుల నిఘా ఉంటుందని, కావున అనవసరంగా ఆకతాయి చేష్టలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై గట్టి నిఘా పెట్టామని, వారు విద్యార్థులైన లేక ఎవరైనా సరే చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే మాత్రం పోలీసులు తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని ఆయన తెలియజేశారు.



## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి వేడుకలు



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, యూత్ నాయకులు,వివిధ సంఘాల ప్రజా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రావ్ 118 వ జయంతిని పటానికి పూలమాలవేసి రోగులుకు పండ్లు ను పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయులు నాగార్జున మాట్లాడుతూ భారతదేశానికి ఉప ప్రధానిగా రైల్వే శాఖ మంత్రిగా గొప్ప పదవులు అనుభవించి బడుగు బలహీన వర్గాల కొరకు ఎంతో కృషిచేసిన మహనీయుడని అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆశయాలు కొనసాగే విధంగా సెలవును ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గౌర అధ్యక్షులు వీర నాగయ్య మాట్లాడుతూ ఏప్రిల్ మాసం గొప్ప మాసమని ఐదవ తారీఖున జగజ్జీవన్ రావ్ జయంతి ఆ వెంటనే 10 వ తారీఖున జ్యోతిరావు పూలే జయంతి ఆ వెంటనే 14వ తేదీన అంబేద్కర్ జయంతి రావడం గొప్ప విషయమని ఇలాంటి గొప్ప మహిళా సందేశంతో సంఘం శరణం గచ్ఛామి బుద్ధం శరణం గచ్ఛామని నిదానంతో యావత్ ప్రపంచానికి శాంతి సందేశం పంపినట్లు అవుతుందని అన్నారు. అలాగే జ్యోతిరావు పూలే జయంతి అంబేద్కర్ జయంతిని కూడా గొప్పగా నిర్వహించినందుకు ప్రజా సంఘాలు ఎందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నాగేశ్వర మాదిగ, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు మహదేవ మాదిగ, గడ్డం బాలు మాదిగ, గడ్డం నాగలేసు మాదిగ, ఎంఎస్ పి గౌరాధ్యక్షులు పల్లం నాగేంద్ర మాల, ఉపాధ్యాయులు నాగరాజా వెంకటరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశ వర్కర్లు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి చొరవతో ఆలయ సమస్య పరిష్కారం



లయం అడ్డుగా ఉన్న గోడను తొలగిస్తున్న రెవిన్యూ సిబ్బంది

**నందలూరు మేజర్ న్యూస్:** గత వారం లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యాకుమార్ దృష్టికి మండలంలోని శ్రీ మారమ్మ ఆలయం సమస్యను బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి పోతురాజు మస్తానయ్య తీసుకొని వెళ్ళి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందుకు స్పందించిన మంత్రి వై సత్య కుమార్ వెంటనే అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి అక్కడ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. కలెక్టరు నందలూరు మండల రెవిన్యూ సిబ్బంది తో మాట్లాడి అక్కడ ఉన్న సమస్యను పరిశీలించి పూర్తి వివరాలు తెలియజేయమని కోరారు. రెవెన్యూ అధికారులు స్థలం పరిశీలించి ఆలయం అడ్డం గా నిర్మించి ఉన్న గొడ్డను తొలగించడం జరిగింది. అనంతరం మస్తానయ్య మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు కోరిక , భక్తుల సౌకర్యార్థం మంత్రికి వినతి పత్రం సమర్పించామని ఆయన వెంటనే స్పందించి జరగబోయే అమ్మవారు ఉత్సవాల కు ఏటువంటి ఇబ్బందులు కలుగ కుండా వసతులు కల్పించడంలో మాకు సహకారం అందించాలని రాష్ట్ర మంత్రి వై సత్య కుమార్ కు నందలూరు మండల ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.

## నేడే వాడ వాడల్లో రాములోరి కళ్యాణం



**రామాపురం మేజర్‌న్యూస్ :** హిందువుల పవిత్ర పండుగ శ్రీరామ నవమి జయంతి రోజున ఆదివారం మండలంలోని వాడవాడల్లో సీతారాముల కళ్యాణం ఆయా రామాలయల్లో కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. మండలంలోని నీలకంఠరావుపేట లో శ్రీరామ నవమి ఉత్సవాలు ఉగాది నుండి నిర్వహిస్తున్నారు ఆదివారం రామాలయంలో సీతారామలక్ష్మణ స్వాములకు ప్రభాత పూజ అభిషేకాలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. శుద్ధ మల్ల గ్రామం ఎర్రం రెడ్డి గారి పల్లెలో కోదండ రామాలయంలో మాజీ ఎమ్మెల్యేలు గడికోట మోహన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి దంపతులు కలిసి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. అలాగే చిట్లూరు. హసనాపురం బండపల్లి కుమ్మరి పల్లె నాలుగు గ్రామాల సరిహద్దులో సోమారాయన గుట్ట వద్దఉన్న శ్రీ అభయస్థ ఆంజనేయ స్వామి దేవాలయం నందు ఆదివారం శ్రీరామనవమి మహోత్సవం సందర్భంగా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు అన్నదాన కార్యక్రమం చింతల ధర్మారెడ్డి ఓబుల్ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుండి కోలాటాలు చెక్కభజన సాంస్కృతిక కార్యక్రమంలో నిర్వహించడం జరుగు తుందని తెలిపారుకర్మపువాళ్లపల్లిలోసీతారాములకుఅభిషేకాలుపూజలు కళ్యాణోత్సవంగ్రామస్తులునిర్వహించనున్నారుప్రతిగ్రామంలోకూడా శ్రీరామనవమివేడుకలుఘనంగా నిర్వహించనున్నారు చెక్కభజనలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## గొప్ప సమతావాది,సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్

### – ఆయన జయంతి వేళ వక్తల కితాబు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** సమతావాది,సంఘసంస్కర్త,అణగారిన వరాల అభ్యుదయానికి కృషిచేసిన మహనీయుడు,సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని అంటరానితనాన్ని రూపుమాపాలని ప్రయత్నించిన మహానుభావుడు బాబు తన 50 సంవత్సరాల రాజకీయ భవిష్యత్తు కలిగిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కితాబునిచ్చారు.శనివారం జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27 సంవత్సరాల వయసులోనే శాసనమండలి సభ్యునిగా ఎన్నిక కావడం గొప్పఘనతఆయనకేదక్కింది. ఉపప్రధానిగా కేంద్ర వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య,రైల్వేశాఖ మంత్రిగా ఆయన ఈ దేశానికి సేవలు అందించిన మహానుభా వుడని కొనియాడారు. మనమందరం స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కార్యదర్శి సచిన్ ,సింగన్న,కొగర మాధవ, యు.వెంకటేష్(మాజీసర్పంచ్), బి.కృష్ణారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి,సొట్ట గంగాద్రి,శివ, వెంకటేష్, శ్రీనాథ్, మోహన, సంతోష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఘనంగా నివాళులు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మండలంలోని పోలీస్ పటాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పటానికిపూలమాలలు వేశారు. మం డలంలోని భాకరాపేట సమీపాన ఉన్న 11వ పోలీస్ పటాలయంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుక సందర్భంగా ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి కమాం డెంట్ ఆనంద్ రెడ్డి పూలమాల వేశారు ఈ సందర్భంగాఆయన మాట్లా డుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి అణ గారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటాలు త్యాగాలు మర్చిపోని విషయమని స్వాతంత్ర సమర యోధుడుగా దేశ ఉప ప్రధానిగా దేశ సేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆడిషన్ కమాండెడ్ డి నాగేశ్వరప్ప డి ప్రసాద్ వెంకటరెడ్డి, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## లైంగిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పట్టణంలోని కురవోనివంక కాలనీలో నివాసముండే పద్మావతి ఒంటరిగా నివసిస్తోంది. సుమారు 6 నెలల నుండి తేరు వీధి,బెంగళూరు రోడ్డు,కొత్తకోట పట్టణంలో నివాసముండే కలందర్ పరిచమయ్యాడు.అప్పటి నుండి కలందర్ పద్మావతిని శారీరకంగా వాడుకోవాలని బలవంతం చేసేవాడు.ఇదిలా ఉండగా మార్చి 31,2025 సంవత్సరం సాయంత్రం 5:30 నిమిషాలకు పిర్యాది ఇంటిలో ఉండగా కలందర్ దౌర్జన్యంగా ఇంటిలోకి ప్రవేశించి బలవంతం చేయబోయాడని,దీంతో ఫిర్యాది గట్టిగా కేకలు వేయగా అక్కడి నుంచి వెళ్లిపోయినాడని పిర్యాదులో తెలిపింది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సిఐ జీవన్ గంగాధర్నాథ్ బాబు తెలిపారు.



## మరోసారి గొప్పమనసు చాటిన టిడిపి యువనేత ఆర్.వి.టి బాబు

### – వేల్పుల వెంకటేష్ కుటుంబానికి రూ.50 వేలు వితరణ – తెదేపా నేత బొమ్మిశెట్టి పురుషోత్తం చేతుల మీదుగా నగదు అందజేత

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పుంగనూరు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దొమ్మలపాటి నగేష్ బాబు (ఆర్.వి.టి బాబు) మరోసారి దాతృత్వాన్ని చాటుకున్నారు.గత 20 రోజుల కిందట పుంగనూరు మండలం,చంద్రమాకులపల్లి పంచాయతీ, కృష్ణాపురంకు చెందిన రామకృష్ణ నాయుడు వైసిపి నాయకుడు వెంకటరమణ చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు.వారి కుటుంబ సభ్యులను ఆర్వీటి బాబు ఓదార్చి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఇప్పుడు అప్పులబాధ తాళలేక నాలుగు రోజుల కిందట మదనపల్లి పట్టణం,నీరుగట్టువారిపల్లికి చెందిన రాజంపేట పార్లమెంట్ ఐటీడీపీ ఉపాధ్యక్షులు వేల్పుల వెంకటేష్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.అపస్మారక స్థితిలో ఉన్న వెంకటేష్ ను కుటుంబ సభ్యులు, స్నేహితులు చికిత్స కోసం పట్టణంలోని మీనాక్షి ఆసుపత్రిలో చేర్చారు.అక్కడి డాక్టర్ మల్లికార్జున వైద్య పరీక్షలు నిర్వహించి ప్రాణాలు నిలబెట్టారు.గత కొన్నేళ్లగా తెలుగుదేశం పార్టీకి వీరాభిమానిగా ఉంటున్నారు. వెంకటేష్ ఆత్మహత్యాయత్నం చేసుకున్నారనే విషయం తెలుసుకున్న మంత్రి నారా లోకేష్,అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెంటనే స్పందించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేష్ ను పరామర్శించారు.వారు తక్షణమే ఆర్థిక సహాయం అందించారు.వీరిబాటలోనే పుంగనూరు టిడిపి యువ నేత ఆర్వీటి బాబు స్పందించి రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని తన పిఆర్ఓ రాజు ద్వారా అందజేశారు.ఈ నగదును టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం చేతుల మీదుగా వెంకటేష్ సతీమణికి అందజేశారు.ఈ సందర్భంగా ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఆర్వీటి బాబుకు కుటుంబ సభ్యులు,టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గం అధ్యక్షులు కాశీ శ్రీరామ్,ముంబై దుర్గా,మంగళ ప్రభాకర్,మల్లెం ప్రకాష్ నాయుడు,మహబూబ్‌ఖాన్,మోహన్‌నాయుడు, అనిల్,రెడ్డి శేఖర్ నాయుడు,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# మండల ఎస్సైకి ఘనంగా సత్కరించిన టిడిపి నేతలు





**సిద్ధవటం మేజర్ న్యూస్ :** నూతన మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మండల ఎస్సై మహమ్మద్ రఫీ ని మండల టిడిపి నేతలు ఘనంగా సత్కరించి గజ మాలలు వేశారు సిద్ధవటం మండల ఎస్సైగా నూతన పదవి బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ రఫీని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో టిడిపి మండల అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి అధ్యక్షతన మండల టిడిపి ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించి గజ మాలలు వేశారు ఈ సందర్భంగా మండల ఎస్సై మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని రావాలని గ్రామాలు ప్రశాంతవాతావరణంలోఉండేటట్లు అందరూ సహకరించాలనిఆయనఅన్నారుఈ కార్యక్ర మంలోమండల టిడిపి అధ్యక్షులు శనివారపు మోహన్‌రెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు(దశ)మాజీఎంపీపీ నరసిం హారెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్లు మల్లు సంజీ వరెడ్డి సయ్యద్ జవహర్ భాష నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నేత డాక్టర్ వీరభద్రుడు టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సామా శ్రీనివాసులు , మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి,ఎంపీటీసీ ప్రతినిధి శంకర్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు , మల్లు విజయ భాస్కర్ రెడ్డి, టిడిపి మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, నిత్యపూజ మాజీ చైర్మన్ రాజేంద్రప్రసాద్, బొడిచర్ల శ్రీనివాసులు, రమణ యాదవ్, వీరనాల రామచంద్ర , మురళి, హరి, శేఖర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ప్రసాద్ నాయుడు, పుత్తా విజయ్ తదితర మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# దేశాభివృద్ధికి విశిష్టమైన సేవలందించిన మహనీయుడు జగ్జీవన్ రామ్

**– ఆయన జయంతి వేళ కొనియాడిన టిడిపి నేతలు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారతదేశ అభివృద్ధికి విశిష్టమైన సేవలు అందించిన మహనీయుడు మాజీ ఉపప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని టిడిపి నేతలు పేర్కొన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు శనివారం బెంగళూరు బస్టాండు లోనే టిడిపి జగ్జీవన్ రామ్ జయంతిని జరుపుకున్నారు. ఇందులో భాగంగా మాజీ ఉపప్రధాని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి,భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు. అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచ బడిందని నిర్ధారించాడు.అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరా లకుపైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పని చేశాడు.మరీ ముఖ్యంగా అతను 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నాడు,ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం ఏర్పడిందన్నారు.భారతదేశంలో హరిత విప్లవం,భారత వ్యవసాయం ఆధునీకరిం చడంలో అతను అందించిన సహకారం ,కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమ యంలో,ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విష యమన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్‌నాదెళ్లవిద్యాసాగర్,రాటకొండ మధు బాబు,నాగూర్ వలి,గిరీష్ కుమార్,పూల మురళి,మాకినేనిచంద్రశేఖర్,ప్రవీణ్ రాయల్, సైదు,పూలకుంట్ల హరిబాబు, టెంపర్ రాజేష్,మెట్రో హరి,దేవా,సూరి పాల్గొన్నారు.

# సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పగుచ్ఛాలతో ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూమహనీయుల ఆదర్శాలను పాటిస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చెయ్యాలన్నారు.శ్రీ బాబూ జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆదర్శనేతని, మంచి నాయ కుడిగా ప్రజల మనసుల్లో చిరస్మరనీయు డయ్యాడని, ప్రజాస్వామ్య భారతదేశంలో ఆయన మంత్రిగా సుదీర్ఘ కాలం సేవలు అందిం చటమే కాకుండా ఉప ప్రధానిగా కూడా వ్యవహరించార న్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం ఎనలేని పోరాటం చేశారన్నారు. భారత రాజ్యాంగంలో సామా జిక న్యాయం అనే అంశాన్ని పొందు పరచడంలో ప్రముఖ పాత్ర పోషించారని, మంచి ప్రజా నాయకుడిగా, రాజనీతిజ్ఞుడిగా, పరిపా లనాదక్షుడిగా ప్రజలచేత ఆప్యాయంగా బాబూజీ అని పిలిపించుకున్నా రని, అలాంటి మహనీయుని ఆదర్శాలను పాటిస్తూ సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ (అడ్మిన్)వెంకటాద్రి , ఏఆర్ ఆర్ఐలు, వి.జె. రామకృష్ణ,యం.పెద్దయ్య,మహిళాపోలీస్‌స్టేషన్ఇన్స్పెక్టర్ శంకర మల్లయ్య, రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ మధు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది పాల్గొని ఘన నివాళులర్పించారు.

# మిట్స్ విద్యార్థులకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ పరివర్తన్ స్కాలర్‌షిప్‌లు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎం.సి.ఏ ఎం.బి.ఏ చదువుతున్న 41 మంది విద్యార్థులకు (హెచ్.డి.ఎఫ్.సి) బ్యాంక్ పరివర్తన్ యొక్క ఎడ్యుకేషనల్ క్రైసిస్ స్కాలర్‌షిప్ సపోర్ట్ (ఈసీఎస్ఎస్) స్కాలర్షిప్ లు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మెరిట్-కమ్-నీడ్ ఆధారిత స్కాలర్‌షిప్ పోస్ట్ గ్రాడ్యుయేట్ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను అభ్యసించే విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ లు అందు కున్నట్లు ఆయన అన్నారు.ఈ పథకం కింద ముగ్గురు ఎం.బి.ఏ విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.75వేలుస్కాలర్‌షిప్,37 మంది ఏం.సి.ఏ విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.35 వేలు స్కాలర్‌షిప్ ఒక్క బి.టెక్ విద్యార్థికి రూ.50 వేలుమంజూరుచేయబడిందన్నారు. కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ సి.యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ కమల్ బాషా స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా,మౌలాలి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు

**రాష్ట్ర టిడిపి కార్యానిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు**



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజ కవర్గం ప్రజలకు, టీడీపీ నాయకులకు, కార్య కర్తలకు, అభిమానులకు మీడియా మిత్రు లకురాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు శుభవార్త ప్రసాద్ బాబు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామనవమి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, శ్రీరాముని అను గ్రహంతోజిల్లాలోనిప్రజలుఆయురా రోగ్యాల తో జీవించాలని ఆకాంక్షించారు. శ్రీరాముని జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజంలో మెలగాలని కోరారు.

# టీడీపీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయులు..డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని లిరైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ , టిడిపి యువ నాయకుడు ముక్కా సాయివికాస్ రెడ్డి అన్నారు. రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్‌జయంతికార్యక్రమంలోముక్కా సాయి వికాస్ రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ఆ మహనీ యుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యసమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా, జీవితాంతం దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన సమతామూర్తిగా బాబూ జగ్జీవన్ రామ్ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో యారని కొనియా డారు. ఆ మహనీయుడి ఆశయసాధనలో దళితుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందనితెలిపారు.కూటమి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పీలేరులో అత్యంత వైభవంగా శ్రీరామనవమి



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు పట్టణంలోని సదుం రోడ్డులో వెలసిన సీతారాముల ఆలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఆలయాన్ని అత్యంత వైభవంగా విద్యుత్ దీపాలతో దేదిత్యమానంగా అలంకరించారు. ఈ ఆలయాన్ని సుమారు 500 సంవత్సరాలు మునుపు అప్పటి రాజులు వాస్తు ప్రకారం నిర్మించారు. ఆలయానికి సంబంధించి మాన్యం భూములు కూడా కేటాయించారు. ఆలయం అభివృద్ధికి అర్చకులు గాని దేవదాయ శాఖ అధికారులు గాని పట్టించుకోలేదు రాను రాను ఆలయం శిధిలావస్థకు చేరుకుంది. శ్రీరామనవమి నాడు కూడా ఇలాంటి కళ్యాణం ఉత్సవాలు జరపలేదు అనేక మంది ఇక్కడ ఆలయం ఉన్నదా అని సందేహం వచ్చేది. స్థానిక కేంద్ర సహకార బ్యాంక్ విశ్రాంతి అధికారి కే రామకృష్ణారెడ్డి చొరవతో శిధిలావస్థలో ఉన్న ఆలయాన్నిపునర్నిర్మించుటకు పూనుకున్నారు. ఆరు సంవత్సరాల వ్యవధిలో కమిటీ వేసుకుని తన సొంత నిధులతో, సభ్యులు దాతలు విరాళాల ద్వారా సుమారు రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆలయాన్ని నిర్మించారు. ఈఆలయంలోశనివారం ముత్తైదులచే సీతా రాముల వారికి జలాభిషేకం జరిగిందని, ఆదివారం అభిషేకం విశేష అలంకరణ భారీగా బైక్ ర్యాలీ పుష్ప పల్లకితో ఊరేగింపు ఉంటుందని ఈ కార్యక్రమానికి ప్రస్తుతశాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పూజా కార్యక్రమానికి హాజరుకానున్నారు అని రామకృష్ణారెడ్డి తెలిపారు.



# మైనర్లకు వాహనాలు ఇచ్చినందుకు తల్లిదండ్రులపై కేసు నమోదు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలో బైక్ నడుపుతున్న ఇద్దరు మైనర్లను అదుపులో తీసుకుని వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్ బాబు తెలిపారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. నూతన వాహన చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అంతేకాకుండ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితేచట్టపరమైనచర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీన్ బాబు తెలిపారు.



# బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

ఎంఎస్పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్



**కేవిపల్లి మేజర్న్యూస్ :** భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, విహెచ్పిఎస్ నాయకులు స్థానిక టిటిడి కళ్యాణ మండపం నందు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోసించే స్థాయికి ఎదిగిన నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు. ఆయన జీవితం స్పూర్తిదాయకమని. ఆర్థిక, సామాజిక ఇబ్బందులను అధికమించి ఉన్నత స్థానాలకు చేరి, దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొనడం దగ్గర నుంచి స్వతంత్ర భారతవాణి నిర్మాణంలో మూడు దశాబ్దాల పాటు ఆయన సేవలు అందించారని, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో కార్మికుల హక్కుల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారని అలాగే వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవాన్ని తీసుకువచ్చి హరిత మండలాలను అభివృద్ధి చేసి మొదటిసారి భారతదేశ ఆహార స్వయం ప్రతిపత్తి సాధించే దిశగా చేసి దేశాన్ని కరువు బారి నుండి కాపాడారని అదేవిధంగా 1971 వ సంవత్సరంలో భారత్ –పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉండి దేశానికి విజయం అందించడంలో ఆయన చేసిన కృషి గర్వించదగ్గ విషయమని, వీరు అన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ పేద ప్రజల హక్కులను రాజ్యాంగంలో పొందుపరిస్తే వాటిని చట్టం రూపంలో అమలు కావడానికి బాబు జగ్జీవన్ రావ్ చేసిన కృషి వెలకట్టలేని వీరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, వి హెచ్ పి ఎస్ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి రామమోహన్ రెడ్డి, ఎంఆర్పిఎస్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగళ్ల శ్రీనివాసులు, ఎం ఆర్ పి ఎస్ పీలేరు నియోజకవర్గం కో ఇన్చార్జ్ అమరాల వెంకటరమణ, ఎంఈఎఫ్నాయకులుచంద్రయ్య,ఎంఆర్పి ఎస్ యువసేన నాయకులు గండికోట రెడ్డి కుమార్, వంగళ్ల రాజేష్, చిన్న సోకు నరసింహ, ఎంఎస్పినాయకులుబేతపూరివెంకటరమణ, విహెచ్పిఎస్ నాయకులు శుభహాన్ బాషా, ఎంఆర్పిఎస్ నాయకులు ప్రణీత్, హరీష్, గంగాధర, రాము, హరీష్ పి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో దివ్యాంగుడి మృతి



మృతుడు కుల్లూరు నరసింహులు (ఫైల్ ఫోటో )

**రాజంపేట,మేజర్న్యూస్ :** మాడుపగిలే ఎండలు ఓ దివ్యాంగుడిని బలి తీసుకున్నాయి. పట్టణ పరిధిలోని డిబిఎన్ పల్లె అరుంధతి వాడకు చెందిన కూల్లూరు నరసింహులు (38) శనివారం వడదెబ్బతో గ్రామంలోనే ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో హుటాహుటిన ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా డీ హైడ్రేషన్ కారణంగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు నరసింహులు కుటుంబంలో అతనితో పాటు నలుగురు చెవిటి మరియు మూగ వైకల్యం కలిగిన వారు ఉన్నారు. దాతలు, స్వచ్ఛంద సంస్థల వారు స్పందించి వారి కుటుంబానికి చేయూతనివ్వాలని కుటుంబ సభ్యులు కోరారు.

# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**పీలేరు మేజర్ న్యూస్ :** భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని శనివారం మండల ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోసించే స్థాయికి చేరుకున్న బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్పూర్తిదాయకమని వీరు కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆర్థిక, సామాజిక ఇబ్బందులను అధికమించి ఉన్నత స్థానాలకు చేరి, దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొనడం దగ్గర నుంచి స్వతంత్ర భారతవాణి నిర్మాణంలో మూడు దశాబ్దాల పాటు ఆయన సేవలు అందించారని, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో కార్మికుల హక్కుల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారని అలాగే వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవాన్ని తీసుకువచ్చి హరిత మండలాలను అభివృద్ధి చేసి మొదటిసారి భారతదేశ ఆహార స్వయం ప్రతిపత్తి సాధించే దిశగా చేసి దేశాన్ని కరువు బారి నుండి కాపాడారని అదేవిధంగా 1971 వ సంవత్సరంలో భారత్ –పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉండి దేశానికి విజయం అందించడంలో ఆయన చేసిన కృషి గర్వించదగ్గ విషయమని, వీరు అన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ పేద ప్రజల హక్కులను రాజ్యాంగంలో పొందుపరిస్తే వాటిని చట్టం రూపంలో అమలు కావడానికి బాబు జగ్జీవన్ రావ్ చేసిన కృషి వెలకట్టలేని వీరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి మురళి, తాజుం, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా శ్రీరామనవమి పండుగ జరుపుకోవాలి

– ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు – జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రీరాముని ఆదర్శాలను స్మరించుకుంటూ ధర్మం, న్యాయం, ప్రేమ, కరుణ ఆయన జీవితంలోని ముఖ్యమైన అంశాలు మన జీవితాల్లో ఆచరించాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ ప్రజలందరూ శాంతియుతంగా, సంతోషంగా, శ్రీరామనవమి పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ పోలీసులకు సహకరించాలని, మీ భద్రత మాకు ముఖ్యం కాబట్టి ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయా లన్నారు. మీ పరిధిలో మీరు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించినా స్థానిక పోలీస్ స్టేషన్లో తప్పకుండా అనుమతి తీసుకోవాలన్నారు. ఇది మీ భద్రతకు, అలాగే ఆ ప్రాంతంలోని ప్రజలందరి భద్రతకు చాలా ముఖ్యం అన్నారు. మీరు అనుమతి తీసుకోవడం ద్వారా పోలీసులు ఆ కార్యక్రమం గురించి తెలుసుకుంటారని, అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేస్తారని, తద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించగలుగుతారని, కాబట్టి ఏదైనా కార్యక్రమం నిర్వహించే ముందు పోలీసుల అనుమతి తీసుకోవడం బాధ్యతాయుతమైన పౌరులుగా మీ కర్తవ్యం అని ఎస్పీ తెలిపారు. ప్రజలందరూ శాంతియుతంగా సంతోషంగా శ్రీరామనవమి పండుగ జరుపుకోవాలని తెలిపారు. పండుగ సందర్భంగా డీజే లాంటి కార్యక్రమాలను నిర్వహించరాదని, సాంప్రదాయ పద్ధతిలో పండుగ జరుపుకోవాలని, మైనర్లకు బైకులు ఇచ్చిన తల్లిదండ్రులు సంరక్షకుల పై కేసులు నమోదు చేయాలన్నారు. ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తూ సైలెన్సర్లు తీసివేసి బైకులు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.

# బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్

– మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయులు..డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు, కార్యాలయంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో అందరూ పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్రమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా, జీవితాంతం దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన సమతామూర్తిగా బాబూ జగ్జీవన్ రామ్ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆ మహనీయుడి ఆశయసాధనలో దళితుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నగిరిపాటి నాగరాజు ఉపాధ్యక్షులు,వెలకచర్ల చెంగల్ రాయుడు, ఎద్దల బాలచంగమ్మ మండలాధ్యక్షురాలు, బ్రాహ్మణపల్లి రామచంద్ర,జి శ్రీరాములు,గద్దల మస్తాన్ ,కోడూరు వెంకటేష్ ,దంతం శంకర్ ,కోడూరు మణి,చిలుకూరి రెడ్డయ్య. తదితరులు బాబు జగజ్జివన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం విషయంలో మాజీ సీఎం జగన్ రెడ్డిది ద్వంద వైఖరి

– ముస్లిం మైనార్టీలను మభ్యపెడుతున్న వైకాపా – టిడిపి నేత ఆర్.జె.వెంకటేష్ విమర్శలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వక్ఫ్ సవరణ చట్టంపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.శనివారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం బిల్లును లోక్ సభలో తిరస్కరించి,రాజ్యసభలో ఆమోదించడంతో మాజీ సిఎం జగన్,వైకాపా వైఖరి స్పష్టంగా అర్థమవుతోందన్నారు. ముందు నుంచి ముస్లిం మైనార్టీలకు వైకాపా తీవ్ర అన్యాయం చేస్తోంద న్నారు. సీఏఏ,ఎన్ఆర్సీ,370 వంటి చట్టాలకు లోపాయి కారి ఒప్పందంలో భాగంగా మద్దతు తెలపడం ముస్లిం సమాజాన్ని మభ్యపెట్టడమేనన్నారు. మదనపల్లి వైసీపీ సమన్వయకర్త ఇటీవల విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా,కూటమి నాయకులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారని,ఇప్పుడు ఆ పార్టీ అధినేత నిర్ణయంపై ఏమి సమాధానం చెబుతారని సూటిగా ప్రశ్నించారు.మీరు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చామని గొప్పలు చెబుతున్నారని,మేము అంతకుమించి ముస్లిం మైనార్టీలకు మేలు చేస్తున్నామన్నారు.ముఖ్యంగా వక్ఫ్ సవరణ చట్టాన్ని వైకాపా వ్యతిరేకించడం ఆ పార్టీకి చెందిన దినపత్రిక ప్రధాన కార్యాలయం వక్ఫ్ భూములపై నిర్మించడమే కారణమని ఎద్దేవా చేశారు.గత ఎన్నికల్లో మదనపల్లెలో టిడిపి అభ్యర్థి కంటే వైకాపా అభ్యర్థికే ముస్లిం మైనార్టీలు ఎక్కువ ఓట్లు వేసినప్పటికీ షాజహాన్ బాషా తన చతురతతో ముస్లింల మనసు గెలిచారని,ఇది జీర్ణించుకోలేక వైకాపా నాయకులు అనవసరపు ఆరోపణలు చేస్తున్నారన్నారు.వైఎస్ఆర్సిపి ముస్లింలకు ద్రోహం చేస్తే టిడిపి,కూటమి పార్టీలు,సీఎం చంద్రబాబు నాయుడు మంచి చేస్తున్నారని కొనియాడారు.ఇప్పటికైనా ముస్లిం సమాజం వాస్తవాలను గ్రహించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలోరాజంపేటపార్లమెంట్‌ప్రధానకార్యదర్శియాలగిరి దొరస్వామినాయుడు,గండికోట గణేష్ బాబు,రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# దోబీ ఘాట్లు నిర్మాణానికి ప్రభుత్వ ఆదేశాతో ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం

– క్షేత్రస్థాయిలో రజకసంఘాల సభ్యులతో కలిసి పరిశీలన – బిసి కార్పొరేషన్ ఈడి జయసింహా వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణంలో దోబీ ఘాట్లు నిర్మాణానికి ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతిపాదనలు తయారు చేసి పంపుతున్నామని బిసి కార్పొరేషన్ ఈడి జయసింహ స్పష్టం చేశారు.శనివారం పట్టణంలోని వినాయక రజక సేవ సంఘం అధ్యక్షులు ముదిమడుగు రామ్మూర్తి,కార్యదర్శి రామ్మోహన్,మల్లికార్జున రజక సేవా సంఘం అధ్యక్షురాలు పి.వెంకటలక్ష్మమ్మ,పోలేరమ్మ రజక సేవా సంఘం అధ్యక్షులు జి.రెడ్డప్ప,ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కోశాధికారి శంకరతోపాటు సభ్యులతో కలిసి బిసి కార్పొరేషన్ ఈడీ జయసింహ క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు.ధోబి ఘాట్లు లో ఏర్పాట్లు చేయాల్సిన మౌలిక వసతులు,సౌకర్యాలు,ప్రహరీ గోడలు,వర్క్ షెడ్లుతో ఇతర అవసరాలపైన నేరుగా రజక సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకొని,అవసరాలను గుర్తించే ప్రక్రియ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఈడి జయసింహ మాట్లాడుతూ మదనపల్లి పట్టణం లో రజకులు వృత్తి ధర్మాన్ని నిర్వహించి జీవనోపాధిని పెంపొందించడం కోసం నియోజకవర్గ శాసనసభ్యులు షాజహాన్ బాషా ఆదేశాలతో కొత్తగా దోబిఘాట్లు నిర్మాణం చేయడం మరియు అందుబాటులో ఉన్న ధోబిఘాట్లలో సౌకర్యాలను మెరుగు పరిచి ప్రహరీ గోడ,వర్క్ షెడ్ నిర్మాణానికి విజ్ఞప్తులు అందాయ న్నారు. వీటికిగాను నిబంధనల మేరకు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభు త్వానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.వినాయక రజక సేవాసంఘం అధ్యక్షులురామ్మూర్తి,కార్యదర్శి రామ్మోహన్ లు మాట్లా డుతూ మదనపల్లి పట్టణంలో దీర్ఘకాలంగా వున్న రజకుల సమస్యలు పరిష్కారంకావాలంటేదొబిఘాట్లునిర్మాణంత్వరితగతిన పూర్తి చేయా లని కోరారు.దోబీ ఘాట్లు సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీల నకు వచ్చిన కార్పొరేషన్ ఈడీకి,పూర్తి సహాయ, సహకారాలు అంది స్తున్న ఎమ్మెల్యే షాజహాన్ భాషకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్ర మం లో రజక సంఘాల నాయకులు వెంకటరమణ, మల్లికార్జున, రెడ్డప్ప, శ్రీనివాసులు,మోహన,రమణ,గంగాధర్‌తోపాటుపలువురు పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రావ్ ఘనంగా 118వ జయంతి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు బాబు జగజ్జీవన్ రావు 117వ జయంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ యువత జగజ్జీవన్ రావ్ చేపట్టిన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. దేశంలో ఎంతోమంది ముఖ్య నాయకుల్లో జగజ్జీవన్ రావు కూడా అత్యంత ముఖ్యమైన నాయకులని వారు పేర్కొన్నారు. ప్రతి ఏటా ఆయన జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు మంచి పెట్టారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ సర్పంచ్ బుడిగి శివయ్య భరత్ కుమార్ సిహెచ్ రమేష్ నాగేంద్ర నాగేంద్ర రామకృష్ణయ్య దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఆనాల కవితా చెంగల్ రెడ్డి మైనారిటీ నాయకులు ముజీబ్ కోడూరు మస్తాన్ ఎస్ ఏ అబ్దుల్ రావు, దమ్ము రఘు లక్ష్మయ్య గణేష్ ,చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

# భారతావనికి ఎనలేని సేవలందించిన మహానేత బాబు జగజ్జీవన్ రామ్

– బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘన నివాళి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** భారతావనికి ఎనలేని సేవలు అందించిన మహానేత డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని బీసీ ఐక్య వేదిక నాయకులు పేర్కొన్నారు.శనివారం స్థానిక బేబి వెల్కమ్ హోమ్ నందు స్వాతంత్ర్య సమర యోధుడు,భారతవని ఉపప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిసి ఐక్యవేదిక నాయకులు జన్నె రాజేంద్ర నాయుడు,పొదల నరసింహులు ఎం.సుబ్రమణ్యం,కట్టా గంగలప్ప,మౌలాలి,క్రిష్ణమూర్తి, చెన్నం శ్రీరాములు మాట్లాడుతూ ఆ మహానేత ఆశయాలను కొనసాగిస్తామని పిలుపునిచ్చారు.వెనుబడిన,అణగారిన కులాల కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.దేశ సర్వతోముఖాభివృద్ధికి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఎనలేని సేవలు అందించారని కితాబు నిచ్చారు. అంతేకాకుండా ఆయన దేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారని గుర్తుచేశారు.హరిత విప్లవాన్ని విజయవంతం చేయడంలో జగ్జీవన్‌రామ్‌కీలకపాత్ర పోషించారన్నారు.అందరం ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. బిసి ఐక్య వేదిక నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ భద్రాద్రి సీతారాముల కళ్యాణం



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ లోగల ఇసుక పల్లి గ్రామం నందు శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ భద్రాద్రి సీతారాముల స్వామి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోజున కళ్యాణం తో నవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుంది అని అన్నారు. ఈ కార్యక్రమంనకు మండలం లోని నలుమూలలా నుండి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటారని కమిటీ సభ్యులు అన్నారు. కళ్యాణం ను కానాల ఆనంద్ బాబు కుటుంబ సభ్యులు, కానాల శివకుమార్ కుటుంబ సభ్యులు , పెనుబాల సుబ్బ నరసింహ రావు కుటుంబ సభ్యులు, పెనుభాల సురేష్ కుటుంబ సభ్యులు చేతుల మీదుగా సీతారామ స్వామి వార్ల కళ్యాణం నిర్వహిస్తారు. ఈ కళ్యాణ కార్యక్రమానికి ముత్యాల తలంబ్రాలు పసుపులేటి వెంకట రమణయ్య అందివ్వడం జరుగును, అనంతరం స్వామి వారి అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుదని భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి కళ్యాణం చూసి కృపకుపాత్రులు కాగలరు అని , అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు

# జాతీయస్థాయి వుడ్ బాల్ పోటీల్లో ఆదిత్య విద్యార్థిని ప్రతిభ




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మహారాష్ట్రలోని నాగపూర్ నగరంలో మార్చి నెల చివరి మాసంలో నిర్వహించిన వుడ్ బాల్ జాతీయస్థాయి సీనియర్స్ మరియు జూనియర్స్ విభాగంలో బి.కొత్తకోట ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థిని సత్తా చాటింది. మొదటి సంవత్సరం బీకాం చదువుతున్న ఎన్.మేఘన విశేష ప్రతిభ కనబరిచి సింగిల్స్ విభాగంలో మొదటి స్థానం మరియు జట్టు విభాగంలో రన్నరఫ్‌గా నిలిచిందని ఆ కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ ఆల్ ఇండియా వుడ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగపూర్ నగరంలో జరిగిన వుడ్ బాల్ క్రీడాపోటీల్లో 28 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని ఎన్.మేఘన పాల్గొని విజేతగా నిలవడం గర్వకారణమన్నారు.జాతీయస్థాయిలోనిర్వహించిన టోర్నమెంట్లో తమ కళాశాల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా వుడ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అభిషిత్ దేశ్ముఖ్ చేతుల మీదుగా షీల్డ్ అందుకున్నారని తెలిపారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని ప్రిన్సిపల్ఎల్.ప్రసాద్,మేనేజర్‌బి.రాజేంద్ర నాయక్ అధ్యాపకులుఅభినందిస్తూభవిష్యత్తులో మరిన్నిపథకాలుసాధించాలని ఆకాంక్షించారు.

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**రామాపురం మేజర్‌న్యూస్:** దేశంలోని బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్ అని తాసిల్దార్ రామాంజనేయులు అన్నారు మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు బిఆర్ అంబేద్కర్ రిజర్వేషన్ కల్పిస్తే వాటి అమలుకు భారత పార్లమెంటులో చట్టం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని 1971లో భారత్ పాకిస్తాన్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉంటూ భారత్ విజయానికి కీలక భూమిగా పోసిన వ్యక్తి జగజీవన్ రావు అన్నారు దేశం వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం తీసుకొచ్చి హరిత మండలాలను అభివృద్ధి చేసి భారతదేశ ఆహార స్వయం ప్రతిపత్తి సాధించేదిగా దేశాన్ని కరువువారినుండికాపాడినకృషివలు అన్నారు ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కృపావతి ఆర్ఐ సమన్ ఖాన్ వీఆర్వోలు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# జేఎన్‌టీయూ విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలి

## -వార్షికోత్సవ వేడుకలో వీసీ సుదర్శనరావు



**కలికిరి మేజర్ న్యూస్:** జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలని అనంతపురం జేఎన్టియు వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సుదర్శనరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారంకలికిరి జేఎన్టీయూ కళాశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విజయ ప్రయాణంలో నిబద్ధత, నిజాయితీ, స్పష్టమైన దృష్టి, ఉన్నతమైన ఆశయాలు కీలకమైన పాత్ర పోషిస్తాయన్నారు. జేఎన్‌టీయూ క్యాంపస్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు తీసుకెళ్లడంలో మీ భాగస్వామ్యం ఎంతో ముఖ్యం అన్నారు. విశ్వవిద్యాలయం మీకు అందిస్తున్న అత్యాధునిక సౌకర్యాలను బి.టెక్ చదువుతున్న ఈ నాలుగు సంవత్సరాల కాలంలో పూర్తిగా ఉపయోగించుకోవాలన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు మీ స్నేహితులకు మంచి ప్లేస్‌మెంట్‌లు సాధించి పెట్టేలా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పడిన కష్టాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవలన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల అవసరాలకు, అధ్యాపకులకు ఏ అవసరం ఉన్న, వైస్ ఛాన్సర్ ఎల్లవేళలా అందుబాటులో ఉండడం మన అదృష్టంగా భావించాలన్నారు. స్వయం ప్రతిపత్తి హోదా సాధించిన ఈ రెండు సంవత్సరాల కాలంలో, న్యాక్-ఏ గుర్తింపు, స్వంత కోర్సు స్ట్రక్చర్, రిసల్ట్ ప్రాసెసింగ్ విభాగాల్లో పురోగతి సాధించామన్నారు. విద్యార్థులు ఫలితాలు కూడా సుమారు 70 శాతం పైగా విద్యార్థులు 7 సిజిపిఏ కంటే ఎక్కువగా సాధిస్తున్నారన్నారు. ఈ సంవత్సరం సుమారు 25 విద్యార్థులు గేట్ ర్యాంకులు సాధించారన్నారు. 2020- 24 బ్యాచ్ లో కళాశాల ఓవర్ ఆల్ టాపర్ గా నిలిచిన సి ఎస్ ఈ విద్యార్థిని పద్మజ ను వైస్ ఛాన్సలర్ అభినందిస్తూ గోల్డ్ మెడల్ ప్రధానం చేశారు. అనంతరం విభాగాలవారిగా ఇద్దరు టాపర్ విదార్థులకు మెడల్స్, సర్టిఫికేట్ ప్రధానం చేశారు. మైదానంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో, విద్యార్థులు ఉర్రూతలూగించే పాటలతో, అదిరిపోయే స్టెప్పులతో,స్కిట్స్‌తోకళాశాలలోపండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ త్యాగరాజన్, హెచ్ఓడిలు, టీచింగ్ అధ్యాపకులు, నాన్ టీచింగ్ మరియు హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 50 వసంతాల వేడుకలపై పూర్వ విద్యార్థుల సమావేశం..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 50 వసంతాల వేడుకల ఏర్పాట్లపై పూర్వ విద్యార్థులు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా పూర్వ విద్యార్థులు అందరు తన వంతు సహాయంగా ఆర్థికపరంగా ప్రకటించారు. ఒకరికి ఒకరు తోడై వేడుకలు ఘనంగా నిర్వహించాలని సమావేశంలో చర్చించుకున్నారు. అనంతరం వేడుకలకు సంబంధించి ఈనెల 20వ తేదీన మరోసారి సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు పి కృష్ణారెడ్డి, రామచంద్ర, తోట శ్రీధర్, సుకుమార్ రెడ్డి, అమీర్, , లక్ష్మీకాంత్, మతిన్, ప్రభాకర్ రెడ్డి, ముస్తఫా, కేహెచ్ బాబ్జాన్,పాలగిరి గౌరీ శంకర్, తోట గిరిధర్, సోమ శేఖర్ రెడ్డి, మాధవరెడ్డి, సయ్యద్ భాష,, బొంతల మహేష్, కృష్ణమూర్తి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్

## – జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభు చరణ్

**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభు చరణ్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దళిత కుటుంబంలో జన్మించి ఆనాటి సమాజపు అవమానాల్ని చూశారన్నారు. 27 ఏళ్ల వయసులో బీహార్ శాసనమండలి సభ్యులయ్యారని, 1946లో నెహ్రూ మంత్రివర్గంలో చేరి అతి పిన్నవయస్కుడైనమంత్రిగాపేరుపొందారన్నారు. కేంద్ర రక్షణ శాఖ,వ్యవసాయ శాఖ,కార్మిక శాఖ,రవాణా,తంతి తపాల,రైల్వే శాఖ మంత్రిగా సేవ చేసి దేశ అభివృద్ధికిపాటుపడ్డారన్నారు. 1977-79మధ్యకాలంలో భారత ఉప ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారన్నారు. దళితుల ఆత్మగౌరవానికి ప్రతీకగా జగ్జీవన్‌రామ్‌నిలచిపోయారన్నారు. కార్యక్రమంలోప్రిన్సిపల్‌కల్పన,ఉపాధ్యా యులురామలక్ష్మమ్మ,ఫర్హాత్‌కౌసర్,గౌతమి,రేఖ,స్వర్ణలతవిద్యార్థులు పాల్గొన్నారు.



# రాజంపేటలో శ్రీరామ జయంతి ఉత్సవాలు



**రాజంపేట,మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజంపేట పట్టణం పాత బస్టాండ్ లో గల శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామ ుల వారి దేవస్థానమునందు ఆదివారము నుండి 8 రోజులపాటు ధార్మిక మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రాజంపేట పట్టణంలోనూ ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు హిందూ ధర్మ ప్రచార పరిషత్ సూపరిండెంట్ ఢిల్లీ రెడ్డి, ప్రోగ్రామ్ అసిస్టెంట్ డాక్టర్ టి. గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ సి సుధాకర్ ఆచారి, శ్రీనివాసులు ఆచారి, ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య ఆచారి కోశాధికారి తాళ్లపాక హరిప్రసాద్ ఆచారి తదితరులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిరోజు సాయంత్రం హరికథ, బుర్రకథ, నాటకం, కోలాటం, భజన తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని భక్తాదులు విరివిగా విచ్చేసి కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు...

**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** ములకలచెరువు జాతీయ రహదారిపై శనివారం రోడ్డు భద్రతపై అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు ఎస్సై నరసింహుడు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు దాటే ముందు ఇరువైపులా చూసి రోడ్డు దాటాలని,ద్విచక్ర వాహనాలలో ప్రయాణించే వారు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్,వెహికల్ రికార్డ్స్ఉంచుకోవాలని,కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్,తప్పకుండా పెట్టుకోవాలని,ఆటో డ్రైవర్లు ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని,సౌండ్ బాక్సులు పెట్టుకొని వాహనాలు నడపకూడదని,మద్యం సేవించి వాహనం నడిపిన,మైనర్లు వాహనాలు నడిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సైతెలిపారు. కార్యక్రమంలో,సిబ్బంది గణేష్, రమణ, నాగిన్ పాల్గొన్నారు



# రైతులకు అరటిపంట నష్టం ప్రభుత్వం దృష్టికి

## ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో అనంతరాజుపేట తుంగవాండ్ల పల్లె గ్రామాలలో గురువారం వీచిన పెనుగాలులకు అరటిపంట నేలమట్టమైన విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ సంబంధిత ఉద్యాన శాఖ అధికారులతో పర్యటించి పంట నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతులను ఆదుకుంటామని శ్రీధర్ తెలిపారు. మండలంలో వందలాది ఎకరాలు అరటిపంట పూర్తిస్థాయిలో నష్టాన్ని మిగిల్చిందని అన్నారు సందర్శించి నష్టం వివరాలను నమోదు చేసి వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రతి రైతుకి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు గతంలో వైసిపి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని ప్రస్తుత ఓటమి ప్రభుత్వం రైతులకు అండదండలతో నష్టపరిహారాన్ని అందజేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు ఆసియా, భాస్కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, ఉడుము శివారెడ్డి,జనసేన నాయకులు మణి పిసి ఎన్ బ్రదర్స్ ముద్దపోలు సభాపతి ఆకేపాటి సుకుమార్ రెడ్డి,పందేటి వెంకటరామరాజు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట విద్యా విభాగ అధ్యక్షులుగా కదిరి బాలిరెడ్డి నియామకం



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి రాజంపేట పట్టణ విద్యా విభాగ అధ్యక్షులుగా కదిరి బాలిరెడ్డి ని నియమించినట్లు శనివారం ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సహకారంతో తనకు ఈ పదవి దక్కిందని కావున వీరందరికీ తన కృతజ్ఞతలుతెలియజేస్తున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్సిపిపార్టీకష్టసుఖాలు లో తోడుంటానని తుది శ్వాస వరకు వైఎస్ఆర్సిపి పార్టీకి పనిచేస్తానని ఆయన తెలియజేశారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## – ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి

**కలికిరి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత టిడిపి నాయకులు, కార్యకర్తలదేనని నియోజకవర్గ ఎమ్మెల్యే, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచించారు. శనివారం నగిరిపల్లి లోని ఆయన స్వగృహంలో తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూతెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికిసూపర్ సిక్స్ పథకాలే ప్రధాన కారణం అని, ఇప్పుడు ప్రవేశపెట్టిన పెన్షన్లు, ఉచిత సిలిండర్లు, రాబోవు రోజుల్లో రైతులకు 20,000 నగదు, విద్యా కానుక వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కొత్తగా నామినేటెడ్ పదవులకు ఎంపికైన ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లనుశాలువాతోసన్మానించి వారికి అభినందనలు తెలిపారు. ఏం చైర్మన్ డైరెక్టర్లుగాఎంపికైనప్రతిఒక్కరూరైతుఅభివృద్ధికికృషిచేయాలనిపిలుపు నిచ్చారు. కార్యక్రమంలోపీలేరునియోజకవర్గంలోనికలికిరి,వాల్మీపురం, గుర్రంకొండ,కలకడ,పీలేరు,కె.వి పల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాణిజ్య విభాగ అధ్యక్షులుగా మనోహర్ రెడ్డి



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాజంపేటమండలవాణిజ్యవిభాగ అధ్యక్షుడిగా సీఎం మనోహర్ రెడ్డిని నియమించారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటిఅమర్నాథరెడ్డికిప్రత్యేక ధన్యవాదాలుతెలుపుతున్నానన్నారు.పార్టీ అభివృద్ధికి తమ శక్తివంతం లేకుండా కృషి చేసి పార్టీ దోహదకు వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు అన్ని విధాల చర్యలు చేపడతానన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రశంసలు పొందిన రాజంపేట చిత్రకారుడు




**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణం బోయ పాలెంకు చెందిన ప్రముఖ చిత్రకారుడు నాయిని గిరిధర్ చిత్రలేఖన రంగంలో రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకున్నారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖచైర్మన్‌తేజస్విని ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో నిర్వహించిన హస్తకళ చిత్రలేఖన ప్రదర్శనలో సుమారు 500 మంది కళాకారులు పాల్గొనగా వారిలో నాయిని గిరిధర్ చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఘన సత్కారం పొంది ప్రశంసా పత్రం అందుకున్నారు. తమ ప్రాంతానికి చెందిన కళాకారుడు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం తమకు గర్వకారణమని రాజంపేట వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్ సార్లు ఓసారి ఇలా చూడరు

### తహశీల్దార్ కార్యాలయం డిఆర్డిఓ కార్యాలయం దగ్గర చెట్ల మధ్యలో వేర్లు

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కార్యాలయాల సముదాయం నిత్యం జనసంచారం ఉండే ప్రాంతం విద్యుత్ తీగలను గమనిస్తే ప్రమాదగంటికలనుమోగిస్తూ ఉన్నాయివిద్యుత్ తీగలు చెట్ల మధ్యలో పోతూ ఉన్నప్పటికీ కూడా విద్యుత్ అధికారులు నిత్యం అక్కడికి వస్తూ ఉంటారే కానీ సమస్య పైన దృష్టి పెట్టకపోవడం బాధాకరము మండల మెజిస్ట్రేట్ కార్యాలయమైన తాసిల్దార్ కార్యాలయం ముందు భాగాన విద్యుత్ వైర్లు టైట్ గా లేక ఫ్రీగా ఉండటంవల్ల పెద్దగా గాలివాన తోలితే వైర్లు ఒకదానికొకటి కలుసుకుంటూ ఉండటం వలన ప్రమాదం పొంచి ఉంది ముఖ్యంగా మండల కార్యాలయాలలో కంప్యూటర్ సిస్టమ్స్ ఉండడం అనేక రకాల ఇంపార్టెంట్ కార్యక్రమాలు కూడా జరుగుతూ ఉంటాయి మండల కార్యాలయాల సముదాయం తాసిల్దార్ కార్యాలయం ఎదురుగనే ఇలా ఉంటే సమస్య గురించి పట్టించుకోవాల్సిన అవసరం ఖచ్చితంగా అధికారుల పైన ఉంటుంది చాలాసార్లు అధికారులు దృష్టికి సమస్య పోయినప్పటికీ తాత్కాలిక పరిష్కారం చూపుతున్నారే కానీ దీర్ఘకాలిక పరిష్కారం చూపడం లేదు తక్షణమే మండల అధికారులు స్పందించి ఇక్కడ ఉన్నటువంటి సమస్యను పరిష్కారం నికి ప్రయత్నం చేయగలరని ముక్తకంఠంతో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



# సమన్వయంతో పనిచేద్దాం...పార్టీ బలోపేతానికి కృషిచేద్దాం

### - మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సూచన





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీలు బలంగా పనిచేస్తే పార్టీ మరింత బలోపేతమవుతుందని వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే దృష్టిసారిస్తే పార్టీ బలంగా వుంటుందని,కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలలోకి తీసుకుని వెళ్ళడంలో సమర్థవంతంగా పనిచేయాలని నూతన కమిటీ సభ్యులకు మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సూచించారు. మదనపల్లె నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మరియు స్వగృహం లో మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మదును మర్యాద పూర్వకంగా అన్నమయ్య జిల్లా, మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నూతన సభ్యులు కలిశారు.ఈ సంద ర్భంగా నూతన సభ్యులు నిస్సార్ అహమ్మదుకు పూలబోకేలు అందించి దుశ్శాలువతో సన్మానించారు.నిస్సార్ అహమ్మ దుకు కృతజ్ఞతలు తెలిపారు.పదవులు వచ్చిన వారందరికీ నిస్సార్ అహమ్మద్ అభినందనలు తెలిపారు.తమకు వచ్చిన పదవులకు తగిన న్యాయం చేస్తామని నూతన కమిటీ సభ్యులు చెప్పారు.ఈ సందర్భంగా మదనపల్లె నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు

## విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా ముగిసిన అడియోస్ - 2025

### - సందడి చేసిన ఏఎల్‌సిసి చిత్రబృందం





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బీటెక్ ఎంబీఏ చివరి సంవ త్సరం విద్యార్థులకు వీడ్కోలు ఇవ్వడానికి అడియోస్ - 2025 పేరుతో ఫేర్వెల్ డే - 2 కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా ముగిం చడం జరిగిందని,ఈ కార్యక్రమానికి ఏ ఎల్.సి.సి సినిమా బృందం కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా డి.రమణా రెడ్డి ఏఎల్ సి సి చిత్ర బృందాన్ని కళాశాలకు స్వాగతం పలికి ఏఎల్‌సిసి చిత్రంలో పాటను విడుదల చేశారు.ఈ కార్యక్ర మంలో కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏఎల్‌సిసిచిత్రం ఘనవిజయం సాధించాలని,ఈ చిత్రంతో హీరో జే.పి.నవీన్ దర్శక నిర్మాత కోలా లేనీధర్ రావుకు మంచి గుర్తింపు రావాలని కోరుకుని ఏఎల్‌సిసి చిత్రం టీజర్ విడుదల చేశారు. అకాడమిక్ ఆటల పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులను మెడల్స్ ప్రశంసా పత్రా లతో ప్రిన్సిపాల్ డా డి.రమణా రెడ్డి చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి సత్కరించారు.ఈ వేడుకకు ఏఎల్‌సిసిచిత్రబృందం హీరో జే.పి.నవీన్,దర్శక నిర్మాత కోలా లేనిధర్ రావు,నటీనటులు శ్రీనివాస్ రెడ్డి మరియు ధనుష్ ముఖ్య అతిథులుగా హాజరైకళాశాలలో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,ఏ ఎల్.సి.సి చిత్ర బృందం,డీన్స్ ,హెచ్వోడీలు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణానికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి తలంబ్రాలు ప్రసాదం అందిస్తాం

### నేటి నుంచి శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం - టీటీడీ జేఈవో వీరబ్రహ్మం



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆలయం వద్ద, కళ్యాణ వేదిక వద్ద బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం గుత్తేదారులు నిర్వహిస్తున్న పరిశీలననిమిత్తంశనివారం టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ఒంటిమిట్టకు రావడం జరిగింది. ముందుగా ఆయన ఆలయంలో గుత్తేదారులు చేపడుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం శ్రీ సీతారామ కళ్యాణ వేదికకు చేరుకొని 11వ తేదీన టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించే సీతారామ కళ్యాణోత్సవం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న పనులను జిల్లా రెవెన్యూ ,పోలీస్, టీటీడీ అధికారులతో పరిశీలించారు. జగదభి రాముని కళ్యాణోత్సవం సమీపిస్తుందని చేపట్టాల్సిన పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించడం జరిగింది. అనంతరం స్థానిక టీటీడీ పరిపాలన భవనంలో టీటీడీ పాలక అధికార స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ జేఈవో వీరబ్రహ్మం కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి నుండి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని టీటీడీ అధికారులందరూ సమయపాలన పాటిస్తూ బ్రహ్మోత్సవాలను విజయపథంలో నడిపించాలని కోరారు. అత్యంత ప్రధానంగా టీటీడీ ఆధ్వర్యంలో 11వ తేదీ సాయంత్రం అత్యంత కోలాహలంగా వేడుకగా నిర్వహించే శ్రీ సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని దిగ్విజయం చేయాలన్నారు. సీతారామ కళ్యాణం ఉత్సవాన్ని తిలకించేందుకు పలు రాష్ట్రాల నుంచి ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వచ్చేందుకు సిద్ధమవుతారని భక్తులకు అందరికీ మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత టిటిడి పై ఉందని ఏ విషయంలోను రాజి పడకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కళ్యాణ వేదిక వద్ద 120 గ్యాలరీలలో ఉన్న భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. వేసవి కావడం చేత మంచినీరు, మజ్జిగ, అన్న ప్రసాదాలు ప్రణాళిక ప్రకారం సిద్ధం చేసుకోవాలన్నారు. క్యూలైన్ల వద్ద సిబ్బంది పర్యవేక్షణలో ఉండి భక్తుల తోపుసులాట లేకుండా చూసుకోవాలన్నారు. భక్తులందరికీ కళ్యాణం వీక్షించేందుకు సౌకర్యం కల్పించాలన్నారు. కళ్యాణ వేదిక ప్రవేశ ద్వారం వద్ద తలంబ్రాలు పంపిణీ కోసం 16 కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. తలంబ్రాలు వితరణలో భక్తులకు సక్రమంగా అందాలన్నారు. సీతారామ కళ్యాణోత్సవం తిలకించే విధంగా 15 ఎల్ఈడి స్క్రీన్ లను ఆలయం వద్ద, కళ్యాణ వేదిక వద్ద అమర్చడం జరిగిందన్నారు. ఒంటిమిట్టలోని ముఖ్యమైన ప్రదేశాల్లో 38 దేవతామూర్తులను విద్యుత్ దీపాలంకరణలతో సిద్ధం చేశామన్నారు. భక్తులు సులువుగా గుర్తించేందుకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో 100 సీసీ కెమెరాలు,





3డ్రోన్లు,3 కంట్రోల్ రూమ్ లు దాదాపు 2400 మంది భద్రత సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల దాహార్తి సౌకర్యార్థం 3 లక్షల వాటర్ బాటిల్లు, 250 మంది పారా మెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 13 మెడికల్ టీంలు,8 అంబులెన్సులు, అగ్నిమాపక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. హెచ్ డి పి 18, దాస సాహిత్య ప్రాజెక్టు 4, అన్నమాచార్య ప్రాజెక్ట్ 8 మొత్తం 30 కళాబృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటిసారిగా కళాకృతులతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కళ్యాణ వేదిక, ఆలయం వద్ద 12 టన్నుల పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్ లతో అత్యంత సుందరాయమనంగా తీర్చి దిద్దుతున్నామన్నారు.ఏది ఏమైనప్పటికీ గతించిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పద్ధతి ప్రకారం సక్రమంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించి దిగ్విజయం చేస్తామన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జాన్ ఎర్విన్, టీటీడీ సీఈ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, శాస్త్రి, తదితర టీటీడీ అధికారులు పాల్గొన్నారు.



## చైతన్య సంస్థలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,భారత మాజీ ఉప ప్రధాని సమ సమాజ స్థాపనకై కృషి చేసిన కృషీవలుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్118వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి సంస్థ కోశాధికారి పట్నం గిరిజమాల్ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్ బాబు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణ చరణ్,జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి మరియు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు, ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,పిల్లలు పూలమాలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ క్రియాశీల పాత్ర పోషించారని,ఉప ప్రధానమంత్రిగా,రక్షణ మంత్రిగా,వ్యవసాయ శాఖ మంత్రిగా సమర్థవంతంగా పనిచేశారని కొనియాడారు.

## శ్రీరామ నవమి సందర్భంగా వైభవంగా ముస్తాబాయిన రాములవారు

**సుండుపల్లె మేజర్న్యూస్ :** శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా మండల కేంద్రమైన సుండు పల్లె తో పాటు అన్ని గ్రామాలలోని రామాలయాలలో ఆదివారం సీతారాముల కళ్యాణోత్సవాలు గ్రామాల ప్రజలు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు.ఇందులో భాగంగా ఆలయాల ముందు పచ్చని పందిళ్ళు వేసి మామిడి తోరణాలతో అలంకరించారు.ఆలయాల వద్ద అన్నసంతర్పణలు చేయనున్నారు.శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం నుంచి నవరాత్రులు ఆలయాలలో భజనలు చేయుటకు కళాకారులు,ఆయా గ్రామాల భక్తులు ఏర్పాట్లు చేశారు.

## కెఎస్ఎస్‌పై కార్యకర్తలకు అవగాహన...



**ములకలచెరువు, మేజర్న్యూస్:** ములకలచెరువు మండలం వేపూరికోట తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ టిడిపి కార్యకర్తలతో నిర్వహించిన కుటుంబ సాధికార సారథులు కె ఎస్ ఎస్ గురించి కార్యకర్తలకు వివరించారు. ప్రతి 60 ఓట్ల రేంజ్ ఒక కుటుంబ సాధికార సారథులు ఒక పురుషుడు మరియు ఒక మహిళ నియమించుకోవాలని ఆడవారు లేని చోట మాత్రమే మగవారికి అవకాశం కలుగుతుందని తెలియజేశారు. స్టేట్ కమిటీ పార్లమెంట్ కమిటీ నియోజకవర్గ కమిటీ మండల కమిటీ గ్రామ కమిటీలలో కానీ క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలే ఉండాలని కానీ కచ్చితంగా కే ఎస్ ఎస్ లో తప్పనిసరిగా ఉండాలని అభ్యర్థులు 60 ఓట్లకు సంబంధించిన వారి బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు.సీరియల్ నెంబర్ వారధిగా ప్రతి 60 ఓట్లకు ఒక కుటుంబ సాధికార సారథులు ఉండాలని తెలియజేశారు. 60 కంటే తక్కువకు మార్చుకునే విసులుబాటు కూడా ఉందని కుటుంబ సాధికార సారథులు ఆ రేంజ్ లో లేకపోయినా అదే బూతులో ఉండాలని కె ఎస్ ఎస్ లో నియమింపబడే ప్రతి ఒక్కరికి మెంబర్షిప్ ఉండాలని వారికి కేటాయించిన ఓట్లకు నిరంతరం అందుబాటులో ఉండాలని ప్రతి ఒక్కరికి ఏదైనా పదవికి అర్హత కేఎస్ఎస్ లో తప్పక ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కె.వి.రమణ, ఎర్రగుడి సురేష్, పిడుగు చిన్న రెడ్డప్ప, ఎం భాస్కర్ రెడ్డి, వేపూరి కోట ఎంపీటీసీ మార్కిరి శ్రీనివాసులు రెడ్డి, మూగి రవిచంద్ర, ఏం శేషారెడ్డి, కొప్పు లక్ష్మన్న మరియు నాయకులు బి నరసింహారెడ్డి, బి రమణారెడ్డి మార్కిరి.ఆంజనేయ రెడ్డి. బాలాజీ,గంజి రెడ్డప్ప, కుటాగోళ్ల అశోక్, బి కృష్ణప్ప, కే రమేష్, కే మల్లికార్జున్, కే చంద్రప్ప,బి సోమశేఖర్ రెడ్డి బి రామచంద్ర రెడ్డి, ముద్ర.కృష్ణారెడ్డి, గణేష్, చందా శంకర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా లక్షపుష్పార్చన

– పెద్దఎత్తున హాజరైన ఆర్యవైశ్య కుల బాంధవులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం,ఆర్యవైశ్య హాస్టల్ నందు ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,మహిళా సంఘం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం రాత్రి లక్షపుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పూనగంటి ఓంప్రకాష్ మాట్లాడుతూ వైశ్యకుల గురువులు పరమపూజ్య శ్రీశ్రీ వామనాశ్రమ స్వామిజీ 102 వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయములలో కోటి పుష్పార్చనలో భాగంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం స్వామి వారి దివ్య మంగళ శాసనములతో నిర్వహించబడిందన్నారు.గురువులైన పరమపూజ్య శ్రీశ్రీ వామనాశ్రమ మహాస్వామీజ్ మహాపుణ్యక్షేత్రమైన కాశీలో కొంత భూమిని కొని అక్కడ వైశ్య మఠాన్ని పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకురావాలని సంకల్పించారన్నారు.అందుకుగాను ఎంపిక చేసిన స్థల పరిధి సుమారు 7343 చదరపు అడుగులు అంచనా వ్యయం సుమారు 12 కోట్లుఅన్నారు.ఇంతటిమహత్తర కార్యక్రమంలో మనమందరం పాల్గొనే సువర్ణావకాశం లభించడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఇందులో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్నిశాస్త్రోక్తంగానిర్వహించడంజరిగింద న్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలోవాసవి,వనితక్లబ్సభ్యులు,ఆర్యవైశ్యకులభాంధవులు పాల్గొన్నారు